ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంచిర్యాల జిల్లా వార్తలు

బుధవారం 31 జూలై 2024

ఉపాధ్యాయులకు శిక్షణ

బెల్లంపల్లి(తాండూర్), జూలై 30: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులకు జాతీయ సాధన సర్వే 2024పై తంగళ్లపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో వాసాల ప్రభాకర్ మాట్లాడుతూ జాతీయ సర్వే పరీక్ష 2024 సర్వేపై ఉపాధ్యాయులు అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థులకు పరీక్షపై అవగాహన పెంపొందించి జిల్లా స్థాయిలో మండలం అగ్రస్థానంలో నిలిచేలా చూడాలన్నారు. నోడల్ అధికారి మల్లేశం, హెచ్ఎం శ్రీనివాస్, ఉమాదేవి, ఆర్పీలు పాల్గొన్నారు.

అన్నదాతల్లో ఆనందం



రెండో విడుతలో 14 వేల మందికి రుణమాఫీ

పంద్రాగస్టులోపు తుది విడుతకు సన్నాహాలు

మంచిర్యాల, జూలై 30 (ఆంధ్రజ్యోతి): రెండు లక్షలలోపు బ్యాంకు రుణాలున్న రైతులకు ఏకమొత్తంలో మాఫీ చేస్తామన్న తెలంగాణ ప్రభుత్వం తన మాటను నిలబెట్టుకుంది. మొదటి విడత రుణమాఫీ రైతుల ఖాతాల్లో జమ చేయగా, రెండో విడుత మంగళవారం బ్యాంకులకు అందజేసింది. రుణమాఫీలో భాగంగా 2018 డిసెంబరు 12 నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ మధ్య కాలంలో తీసుకున్న రుణాలు మాఫీ చేపట్టింది. ఆగస్టు 15వ తేదీ లోపు రుణమాఫీ పూర్తి చేస్తామని ప్రకటించింది. సర్కారు చొరవతో రైతుల కళ్లల్లో ఆనందం వెల్లివిరుస్తోంది.

జిల్లాలో 94వేల పైచిలుకు రైతులకు లబ్ధి

ప్రభుత్వ నిర్ణయం మేరకు రుణమాఫీ పథకానికి జిల్లాలో 94వేల పై చిలుకు మంది రైతులు అర్హత కలిగి ఉన్నట్లు బ్యాంకర్ల సమాచారం మేరకు ప్రభుత్వం గుర్తించింది. జిల్లా వ్యాప్తంగా లక్షా 57 వేల మంది రైతులు ఉండగా వివిధ రకాల పంటలు 3.42 లక్షల ఎకరాల్లో సాగవుతున్నాయి. జిల్లాలో ఉన్న రైతుల్లో 25వేల మంది కౌలు రైతులు ఉన్నారు. ఐదెకరాల పైబడి ఉన్న రైతులకు మాత్రమే బ్యాంకర్లు రూ. 2 లక్షల వరకు రుణం మంజూరు చేస్తున్నారు. ప్రభుత్వం ప్రకటించిన మేరకు 94 వేల మందికి రుణమాఫీ చేయాలంటే రూ. 804.22 కోట్ల వరకు అవసరం ఉంటుందని అధికారుల అంచనా. యేటా తీసుకున్న రుణాలను రెన్యూవల్ చేసుకుంటూ కొత్త రుణాలు పొందినట్లు బ్యాంకర్లు రికార్డుల్లో నమోదు చేస్తున్నారు. జిల్లాలో యేటా వానాకాలం, యాసంగి పంట రుణాల కింద రూ. 1600 కోట్ల వరకు బ్యాంకులు ఇస్తున్నాయి.

రెండో విడుతలో 14వేల మందికి లబ్ధి

ప్రభుత్వ నిర్ణయం మేరకు రెండో విడుతలో గరిష్ఠంగా రూ. లక్షా 50వేల లోపు రుణం ఉన్న రైతులకు పథకాన్ని వర్తింపజేశారు. రెండో విడుతలో జిల్లా వ్యాప్తంగా మొత్తం 14,104 మంది రైతులను ఎంపిక చేయగా, వీరికి మంగళవారం రూ.138 కోట్ల 46 లక్షల 56వేల254 ను ప్రభుత్వం బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. మొదటి విడుత రుణమాఫీని ఈ నెల 18న రైతు ఖాతాల్లో జమ చేయగా, మొ త్తం 28,727 మందికి రూ. 151 కోట్ల 27 లక్షల 19వేల 35ను చెల్లించింది. మొదటి విడుతలో వివిధ కారణాల చేత రుణమాఫీ జరగని 199 మంది అర్హతగల రైతులను అధికారులు గుర్తించారు. వీరికి రూ.83 లక్షల 73వేల 514 బ్యాంకు ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. మూడో విడుతలో భాగంగా పూర్తిగా రూ.2 లక్షల వరకు రుణం ఉన్న రైతులకు పంద్రాగస్టులోపు నగదు బదిలీ చేయనున్నారు.

అప్పు మొత్తం తీరింది..: జంగేటి దుర్గు, నెన్నెల



ఒకేసారి రుణమాఫీ చేయడంతో బ్యాంకు అప్పు తీరిపోయింది. తీసుకున్న పంట రుణం వడ్డీతో సహా రూ.1,43,141లు మాఫీ కావడం సంతోషంగా ఉంది. గతంలో విడతల వారి మాఫీ చేయడం వల్ల వడ్డీ మాత్రమే తీరేది. అప్పట్లో మాఫీ చేశారన్నమాటే కాని బ్యాంకులో తీసుకున్న అసలు అలాగే ఉండేది. పంటలు పండక రుణం కట్టడం సాధ్యమయ్యేది కాదు. యేటా వడ్డీ చెల్లించి రెన్యూవల్ చేయించుకునే వాళ్లం. పంట పెట్టుబడికి ప్రైవేటు అప్పులు చేయాల్సి వచ్చేది. సీఎం రేవంత్‌రెడ్డి ఏకకాలంలో రూ. 2 లక్షల పంట రుణం మాఫీ చేసి రుణ విముక్తి చేశారు.

సరైన సమయంలో రుణమాఫీ : కుడుక తిరుపతి, ముల్కల్ల



వానాకాలం వరినాట్ల సమయానికి రుణమాఫీ చేయడం చాలా సంతోషంగా ఉంది. డబ్బులు వర్షాకాలం పెట్టుబడికి ఉపయోగపడతాయి. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ చేసింది. ప్రస్తుతం అప్పు తీరడంతో మళ్లీ రుణం పొందేందుకు వీలు దొరికింది. పెట్టుబడికి ఎటువంటి ఇబ్బంది పడకుండా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. రూ.లక్షా 20వేలు ఏకమొత్తంలో రుణమాఫీ జరిగింది.

కలెక్టరేట్ ఎదుట ఓబీసీ మోర్చా నిరసన



కలెక్టరేట్ ఎదుట నిరసన తెలుపుతున్న ఓబీసీ మోర్చా నాయకులు

నస్పూర్, జూలై 30 : కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్‌ను బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించకపోవడంపై ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు అందించారు. నాయకులు మాట్లాడుతూ బడ్జెట్‌లో బీసీ డిక్లరేషన్ అమలుకు అవసరమైనా 50 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో ప్రస్తుతం ఉన్న బీసీ రిజర్వేషన్లు 23 శాతం నుంచి 42 శాతం పెంచుతామన్నారు. ఇచ్చిన హామీలు ఒకటి కూడా అమలు చేయలేదని ఆరోపించారు. ఎంబీసీ కులాలకు ప్రత్యేక సంక్షేమ శాఖను ఏర్పాటు చేయలేదన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. బొద్దుల మల్లేష్, చారి, మల్లేష్, క్రిష్ణమూర్తి, వెంకటేశ్వర్ రావు, పాల్గొన్నారు.

గ్రామీణ పేదల సమస్యలు పరిష్కరించాలి



అదనపు కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

నస్పూర్, జూలై 30: వ్యవసాయ కూలీలు, గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని మంగళవారం తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ మోతిలాల్‌కు వినతి పత్రం అందించారు. నాయకులు మాట్లాడుతూ ఉపాధిహామీ ద్వారా వ్యవసాయ కూలీలకు 200 రోజుల పని కల్పించాలని, రోజుకు రూ.700 వేతనం చెల్లించాలన్నారు. ఉపాధి కూలీలకు పెండింగ్ బిల్లులు, సమ్మర్ అలవెన్స్ ఇవ్వాలన్నారు. పేదలకు ఇంటి స్థలం ఇవ్వాలని, ఇంటి నిర్మాణానికి రూ.6 లక్షలు గృహలక్ష్మి పథకం ద్వారా ఇవ్వాలన్నారు. ఆసరా పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచాలన్నారు. 50 సంవత్సరాలు దాటిన వ్యవసాయ కూలీలకు రూ.6 వేల పెన్షన్ ఇవ్వాలన్నారు. రేషన్ కార్డు లేని వారందరికి కొత్త కార్డులు ఇవ్వాలన్నారు. అక్కెపల్లి బాపు, మేదరి దేవవరం, చంద్ర మాణిక్యం, లక్ష్మినారాయణ పాల్గొన్నారు.

కూరగాయల వ్యాపారులతో సమావేశం



సమావేశంలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్, కమిషనర్

బెల్లంపల్లి, జూలై 30: పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మంగళవారం కౌన్సిల్ సభ్యుల సమక్ష్యంలో బెల్లంపల్లి మార్కెట్‌లోని కూరగాయల విక్రయదారుల ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సభ్యులతో మున్సిపల్ చైర్ పర్సన్ శ్వేత, కమిషనర్‌లు సమావేశం నిర్వహించారు. కూరగాయల విక్రయదారుల్లో ఇంటికి ఒకరి చొప్పున 30 నుంచి 40 సంవత్సరాల వరకు కూరగాయల విక్రయాలపై ఆధారపడిన వారిలో 108 మంది లబ్ధిదారుల జాబితాను తయారు చేశామన్నారు. ఎమ్మెల్యే, కలెక్టర్ సమక్ష్యంలో వారికి నూతనంగా నిర్మించిన మార్కెట్ భవనంలో షాపులను కేటాయిస్తామన్నారు. మిగితా వారికి రెండో విడతలో అందిస్తామన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పాల్గొన్నారు.

అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలి

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 30: ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని బుధవారం చేపట్టిన ఛలో అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్రీకాంత్ కోరారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు రాక ఇబ్బందులు పడుతున్నామన్నారు. విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని అసెంబ్లీ ముట్టడి చేపట్టినట్లు తెలిపారు. రాజేష్, రవికుమార్, వినోద్, రాహుల్ పాల్గొన్నారు.

జిన్నింగ్ మిల్లు అనుమతులు రద్దు చేయాలి



కలెక్టరేట్ ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న గ్రామస్థులు

నస్పూర్, జూలై 30: తాండూరు మండలం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసే జిన్నింగ్ మిల్లు అనుమతులు రద్దు చేయాలని గ్రామానికి చెందిన పలువురు కలెక్టరేట్ ఎదుట మంగళవారం నిరసన వ్యక్తం చేశారు. తమ సమస్య పరిష్కరించాలని కలెక్టర్ కుమార్‌దీపక్‌కు వినతిపత్రం అందించారు. గ్రామస్థులు మాట్లాడుతూ జిన్నింగ్ మిల్లు నిర్మాణం వలన ప్రభుత్వ పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రంలోని విద్యార్థులు దుమ్ముధూళితో ఇబ్బందులు పడే ప్రమాదం ఉందన్నారు. చుట్టూ ఉన్న సారవంతమైన భూములతో పంటలకు నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. గ్రామస్థులు గడ్డం కిష్టయ్య, బాపు, మల్లేష్, రాకేష్, రాజన్న, దుర్గం రాజు పాల్గొన్నారు.

కులగణన తర్వాతే ఎన్నికలు నిర్వహించాలి

మంచిర్యాల అర్బన్, జూలై 30 : కులగణన చేపట్టిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ హక్కుల పోరాట సమితీ నాయకులు మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖను విడుదల చేశారు. వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే 4 నెలల్లో బీసీ కులగణన చేపట్టి స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్‌ను 42 శాతానికి పెంచి వాటిని ఏ,బీ,సీ,డీ గ్రూప్‌లుగా వర్గీకరిస్తామని మేనిఫెస్టోలో చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంతవరకు కులగణనపై ఊసే లేదని, స్థానిక సంస్థల బీసీ రిజర్వేషన్ పెంపుపై దాటవేసే ధోరణి అవలంబిస్తుందన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన చేపట్టాలని, ఆ తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్, నాయకులు రాములు, భీంసేన్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతీ రైతు లబ్ధి పొందేలా రుణమాఫీ



రుణమాఫీ చెక్కులను అందిస్తున్న కలెక్టర్ కుమార్ దీపక్

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 30: ప్రభుత్వం చేపట్టిన రెండో విడత రుణమాఫీ పథకంలో అర్హతగల ప్రతీ రైతు లబ్ధి పొందేలా చర్యలు తీసుకొంటున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా వర్చువల్ పద్ధతిన 2వ విడత రైతు రుణమాఫీ పథకం నిధులను విడుదల చేయగా కలెక్టరేట్‌లో జిల్లా వ్యవసాయాధికారి కల్పన, డీఆర్‌డీవో కిషన్‌తో కలిసి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రైతు రుణమాఫీ 2వ విడతలో లక్ష రూపాయల నుంచి రూ.1.50 లక్షల వరకు మాఫీ చేసేందుకు చర్యలు తీసుకొన్నామన్నారు. రుణమాఫీ నగదు మొత్తాన్ని రైతుల ఖాతాల్లో జమ చేశామని, బ్యాంకు, వ్యవసాయ అధికారులు సమన్వయంతో వ్యవహరించి రైతులకు ఇబ్బందులు కలుగకుండా నగదు చెల్లింపులు చేయాలన్నారు. రైతులకు సమాచారం కోసం కంట్రోల్ రూమ్ నెంబర్ 08736-250501 ఏర్పాటు చేశామన్నారు. అనంతరం ఇద్దరు రైతులకు రుణమాఫీ చెక్కులను అందజేశారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

మందమర్రిరూరల్: రైతులకు రుణమాఫీ చేసిన సందర్భంగా సండ్రోన్‌పల్లిలోని రైతువేదికలో సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి రైతులు, నాయకులు క్షీరాభిషేకం చేశారు. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గందె రాంచందర్, నాయకులు పెంచాల రాజలింగు, సంపత్‌రావు, బాలయ్య, ఏఈవో ముత్యం తిరుపతి, రైతులు పాల్గొన్నారు.

వీడియోకాన్ఫరెన్స్‌లో పాల్గొన్న రైతులు

బెల్లంపల్లి(తాండూర్): తాండూర్ మండలంలోని కొత్తపల్లి రైతు వేదికలో రెండో విడత రుణమాఫీలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రైతులు పాల్గొన్నారు. సీఎం ప్రసంగాన్ని వీక్షించారు. ఏఈవోలు శంకర్, పుష్ప లత, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, నాయకులు పోశం, తిరుపతి, సింగిల్ విండో డైరెక్టర్ రమేష్‌బాబు, మహేందర్, రైతులు పాల్గొన్నారు.

చెన్నూరు: కిష్టంపేట రైతువేదికలో సీఎం రేవం త్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవ సాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా వీడియోకాన్ఫరెన్స్ ద్వారా వర్చువల్ విధా నంలో రుణమాఫీ నిధుల విడుదలను వీక్షించారు. అనంతరం రైతులు సంబరాలు నిర్వహించారు. పీఏసీఎస్ చైర్మన్ చల్ల రాంరెడ్డి, ఏవో శ్రీనివాస్, ఏఈవోలు రాజశేఖర్, సాగర్, సాయికృష్ణ, వనదేవి, దివ్య, శివరంజనీ, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

జన్నారం: సీఎం రేవంత్‌రెడ్డి రెండో విడత రుణమాఫీ చేయగా కార్యక్రమాన్ని పొనకల్‌లోని రైతు వేదికలో రైతులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వీక్షించారు. కార్యక్రమంలో ఏఈవోలు త్రిసంధ్య, అక్రముల్ల, మదుకర్, దివ్య, సాయి, ముజాఫర్, మాణిక్య, లక్ష్మీనారాయణ, శంకరయ్య, కరుణాకర్, సుధీర్, గంగాదర్,ముజ్జు, రైతులు పాల్గొన్నారు.

108 అంబులెన్స్‌లో ప్రసవం



ప్రసవం అనంతరం శిశువుతో ఈఎంటీ

వేమనపల్లి, జూలై 30: సుంపుటం గ్రామానికి చెందిన కుకట్ల అనిత 108 అంబులెన్స్‌లో ప్రసవించింది. మంగళవారం తెల్లవారుజామున పురిటి నొప్పులు రావడంతో కుటుంబీకులు అంబులెన్స్‌కు సమాచారం అందించారు. కోటపల్లి 108 అంబులెన్స్ గ్రామానికి వెళ్లి అనిత, కుటుంబీకులను చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మల్లంపేట సమీపంలో పురిటి నొప్పులు ఎక్కువ కావడంతో ఈఎంటీ శహబాస్ ప్రసవం చేయగా ఆడపిల్ల జన్మించింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. అనంతరం చెన్నూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అంబులెన్స్ ఈఎంటీ, పైలెట్‌ను 108 జిల్లా కార్యనిర్వహణ అధికారి సంపత్, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాప్రోగ్రాం మేనేజర్ స్వామూట్‌లు అభినందించారు.

ఐటీఐ కళాశాల ఎదుట నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న ఐక్య విద్యార్థి నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జూలై 30 : జిల్లా కేంద్రంలోని రాంనగర్‌లో గల డింపి ప్రైవేటు ఐటీఐ కళాశాల ఎదుట మంగళవారం వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ కళాశాలలో కనీస సౌకర్యాలు కల్పించకుండా అడ్మిషన్‌లు చేస్తున్నారని ఆరోపించారు. కళాశాల పశువుల పాక కంటే అధ్వాన్నంగా ఉందన్నారు. కోర్సు పూర్తయిన తర్వాత సర్టిఫికెట్ల కోసం వస్తే కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. కళాశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. నాయకులు శ్రీకాంత్, సన్నిగౌడ్, తిరుపతి, కుతుబ్ పాల్గొన్నారు.

ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలి



మాట్లాడుతున్న సింగరేణి ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు

బెల్లంపల్లి, జూలై 30 : పట్టణంలోని సింగరేణి ఏరియా ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు అందించాలని ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు పేర్కొన్నారు. మంగళవారం సీపీఐ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం, వైద్యులు, సిబ్బందిని నియమించాలని ఆగస్టు 1న సింగరేణి ఆసుపత్రి ఎదుట రిలే నిరాహార దీక్ష చేయాలని తీర్మానం చేశామన్నారు. కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పాఠశాలకు ఎల్ఈడీ టీవీలు అందజేత

జన్నారం, జూలై 30: జన్నారంలోని జిల్లా పరిషత్ పాఠశాలకు మంగళవారం రేండ్లగూడ పాఠశాల టీచర్ శ్రీలత ఆమె సోదరులు మల్లికార్జున్, శ్రీనివాస్‌లు రెండు ఎల్ఈడీ టీవీలను అందజేశారు. డిజిటల్ తరగతుల నిర్వహణ కోసం టీవీలను అందించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యాపార కేంద్రాలపై మున్సిపల్ సిబ్బంది దాడులు

నస్పూర్, జూలై 30: మున్సిపాలిటీలో వివిధ వ్యాపార కేంద్రాలపై మంగళవారం మున్సిపల్ సిబ్బంది దాడులు నిర్వహించి సింగిల్ యూస్ ప్లాస్టిక్ వినియోగిస్తున్న నాలుగు మద్యం, కిరాణ దుకాణాలతోపాటు రెండు బేకరిలపై జరిమానా విధించారు. ప్లాస్టిక్ గ్లాసులు వినియోగిస్తున్న దుకాణాల యజమానులకు రూ. 5వేల జరిమానాలు వేసినట్లు కమిషనర్ చిట్యాల సతీష్ తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా ప్లాస్టిక్ అమ్మకాలు, వినియోగిస్తే చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మున్సిపల్ రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ దండు తిరుపతి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ప్రశాంత్, భానుచందర్ సిబ్బంది పాల్గొన్నారు.

తపాలశాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలి



పోస్టాఫీసు ఖాతాలను అందిస్తున్న మంచిర్యాల సబ్ డివిజన్ ఎఎస్‌పీ

చెన్నూరు, జూలై 30: తపాలాశాఖ అందిస్తున్న సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల సబ్ డివిజన్ ఎఎస్‌పీ రాథోడ్ రామారావు పేర్కొన్నారు. మంగళవారం అంగ్రాజ్‌పల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో ఆయన పాల్గొన్నారు. సేవింగ్ ఖాతా, ఇన్సూరెన్స్ వల్ల కలిగే లాభాలను వివరించారు. బాలికల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సుకన్య సమృద్ధి యోజన పథకం గురించి వివరించారు. ఆయన మాట్లాడుతూ పోస్టాఫీసులో డబ్బులు దాచుకుని భవిష్యత్ భద్రత కల్పించుకోవాలన్నారు. అనంతరం పోస్టాఫీసు ఖాతాలను అందజేశారు. చెన్నూరు పోస్టుమాస్టర్ లక్ష్మీనారాయణ, అంగ్రాజ్‌పల్లి బ్రాంచ్ పోస్టుమార్టర్ రాజన్న, పీఎం మహేష్, శ్రావణ్, భరత్ పాల్గొన్నారు.

పనులు త్వరగా పూర్తి చేయాలి



పాఠశాలను పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి

మందమర్రిరూరల్, జూలై 30: ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న మరమ్మతు పనులను త్వరగా పూర్తి చేయాలని మండల ప్రత్యేకాధికారి ఖాసీం సూచించారు. మంగళవారం బొక్కలగుట్ట ప్రభుత్వ పాఠశాలను, అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మరమ్మతులను పూర్తి చేయాలని, నాణ్యతతో పనులు చేపట్టేలా చూడాలన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను సమయానికి తెరవాలని పేర్కొన్నారు. ఎంపీడీవో రాజేశ్వర్, కార్యదర్శులు ఉన్నారు.

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



ఉపాధ్యాయుల నుంచి సభ్యత్వం స్వీకరిస్తున్న సంఘం నాయకులు

దండేపల్లి, జూలై 30: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్‌టీయూ టీఎస్ ముందు వరుసలో ఉంటుందని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంగర్స్ రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల నుంచి సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సర్వీస్ రూల్స్‌ను, పెండింగ్ డీఏలను తక్షణమే చెల్లించాలని, పీఆర్‌సీని ప్రకటించాలన్నారు. బదిలీలు పదోన్నతులు కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వెల్గనూర్ పాఠశాల ఉపాధ్యాయురాలు రత్నబాయి పదవీ విరమణ పొందుతున్నందున ఆమెను సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. పానుగంటి లచ్చయ్య, బొయిని శ్రీనివాస్, చిట్ల రాజన్న, దాసరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

తాండూర్‌లో ఎంపీడీవో పర్యటన

బెల్లంపల్లి(తాండూర్), జూలై 30: తాండూర్‌లో మంగళవారం పంచాయతీ స్పెషల్ అధికారి, ఎంపీడీవో శ్రీనివాస్ పర్యటించారు. ఎంపీపీ పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. బ్రహ్మవాడలోని రోడ్డుపై, ఎంపీపీ పాఠశాల ఆవరణలో నిలిచి ఉన్న నీటిని సిబ్బంది చేత తొలగింపజేశారు. దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్‌బాల్స్ వేయించారు. నర్సరీని పరిశీలించి మొక్కలను సంరక్షించాలని సూచించారు. పంచాయతీ కార్యదర్శిగా బీపీఎంతో పింఛన్‌లు పంపిణీ చేశారు. అచ్చులాపూర్‌లో పారిశుధ్య పనులను ముమ్మరంగా నిర్వహించాలని కార్యదర్శికి సూచించారు. కార్యదర్శులు దివాకర్, కల్పన ఉన్నారు.

మహిళ శక్తి పథకంపై అవగాహన

జన్నారం, జూలై 30: జన్నారంలోని వసుంధర మండల సమాఖ్య కార్యాలయంలో మంగళవారం ఇందిర మహిళ శక్తి పథకంపై వెటర్నరీ వైద్యుడు శ్రీకాంత్ అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ 32 మంది లబ్దిదారులకు జాతుల రకాలు, మేలు జాతి ఎంపిక విధానం, పునరుత్పత్తి, వ్యాధుల రకాలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఏపీఎం బుచ్చన్న, సీసీలు, మహిళలు పాల్గొన్నారు.

మైలిటీస్ వ్యాధితో విద్యార్థి మృతి

ముత్తారం, జూలై 30: ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన నాయిని ధర్మతేజరెడ్డి(19)అనే విద్యార్థి మైలిటీస్ అనే అరుదైన వ్యాధితో మంగళవారం మృతిచెందాడు. లక్కారం గ్రామానికి చెందిన నాయిని రాజిరెడ్డి కుమారుడు నాయిని ధర్మతేజరెడ్డి మందమర్రిలో మైనింగ్ కళాశాలలో మైనింగ్ డిప్లొమా కోర్సు చేస్తున్నాడు. ఈ సంవత్సరం మార్చి 24న ధర్మతేజరెడ్డి తన ఇంట్లో ఒక్కసారిగా కుప్పకూలిపోయి కాళ్లు చేతులు పడిపోయి వాంతులు, విరోచనాలు చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు గోదావరిఖని సింగరేణి ఆసుపత్రికి తరలించగా వైద్యుల సూచనల మేరకు హైదరాబాద్ కేర్ ఆసుపత్రిలో చేర్పించారు. అక్కడి వైద్యులు ధర్మతేజరెడ్డికి పరీక్షలు నిర్వహించి లాంగ్ సెగ్మెంట్స్ ట్రాన్స్వర్ మైలిటీస్ వ్యాధిగా నిర్ధారించారు. దీనిపై వైద్యుడిని వివరణ కోరగా పది లక్షల్లో ఒకరికి ఇలాంటి వ్యాధి సోకుతుందని వారు తెలిపారు. విద్యార్థి మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరు అయ్యారు.

అధిక లోడు వాహనాలపై చర్యలు తీసుకోవాలి

- అడ్డుకున్న వెంకట్రావుపేట గ్రామస్థులు

సిర్పూర్(టి), జూలై 30: అధిక లోడుతో వెళ్తున్న వాహనాల యజమానులపై చర్యలు తీసుకోవాలని సిర్పూర్(టి) మండలం వెంకట్రావుపేట గ్రామస్థులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం వాహనాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ రోడ్డు మీదుగా మహారాష్ట్రలోని పోడ్సా గ్రామం వైపు అధిక లోడు వాహ నాలు రాకపోకలు సాగిస్తుండడంతో దెబ్బతింటున్నదని తెలిపారు.

తహసీల్దార్‌కు కాంగ్రెస్ నాయకుల సన్మానం

రెబ్బెన, జూలై 30: ఇటీవల బాధ్యతలు స్వీకరించిన రెబ్బెన తహసీల్దార్‌గా రాంమోహన్‌ను గోలేటికి చెందిన కాంగ్రెస్ నాయకులు సన్మానించారు. కార్యక్రమంలో లావుడ్య పల్లాస్, దుర్గం రవీందర్, జిల్లాల స్వామి, రహీం, పూదరి సాయి, పర్వతి సాయి, బాలు నాయక్ పాల్గొన్నారు.

అక్రమ పట్టా చేసుకున్న వ్యక్తిపై కేసు నమోదు

కన్నెపల్లి, జూలై 30 : అక్రమంగా మూడు ఎకరాలను పట్టా చేయించుకున్న వ్యక్తిపై మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గంగారాం తెలిపారు. జన్కాపూర్ గ్రామానికి చెందిన శీలం పోషయ్యకు చెందిన సర్వే నెంబరు 163/2/2, 165/2/2, 175/2/2 మూడెకరాల భూమి శీలం పోషయ్య వదిన బాయక్క పేరుపై ఉన్న 11 ఎకరాల భూమిని శీలం శ్రీనివాస్ పించన్ ఇప్పిస్తానని చెప్పి తహసీల్దార్ కార్యాలయానికి బాయక్కను తీసుకుని వెళ్లి అక్రమ పట్టా చేయించుకున్నాడు. అక్రమ పట్టా చేయించుకున్నాడని శ్రీనివాస్‌ను అడిగితే చంపుతానని బెదిరించాడు. భూమిని కూడా శ్రీనివాస్ పట్టా చేయించుకుని తనను మోసం చేశాడని శీలం పోషయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

సీపీని కలిసిన బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్



సీపీకి పుష్పగుచ్ఛం అందిస్తున్న బెటాలియన్ ఇన్‌చార్జి కమాండెంట్

హాజీపూర్, జూలై 30: రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌ను, అడిషనల్ డీసీపీ రాజును మంగళవారం గుడిపేట 13 బెటాలియన్ ఇన్‌చార్జ్ కమాండెంట్ వెంకటరాములు మర్యాద పూర్వకంగా కలిశారు. సీపీకి పుష్ప గుచ్ఛం అందించి బెటాలియన్‌ను సందర్శించాలని కోరారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ రఘునాథ్‌చౌహాన్, ఆర్ఐలు పాల్గొన్నారు.

గ్రామీణ బ్యాంక్ ఖాతాదారుల సమావేశం

నస్పూర్, జూలై 30 : తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సీతారాంపల్లి ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమం జరిగింది. 60 మంది మహిళా ఖాతాదారులు హాజరయ్యారు. ప్రధాన మంత్రి యోజన, ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, తదితర బ్యాంకు పథకాలపై ఖాతాదారులకు కలిగే ప్రయోజనాలు, లాభాలపై అవగాహన కల్పించారు. బ్రాంచీ నిర్వహణాధికారి నర్సింహాస్వామి మాట్లాడుతూ పొదుపు అలవాట్లను నేర్చుకుని ఆర్థిక క్రమశిక్షణను కలిగి ఉండాలన్నారు. చిన్న చిన్నగా పొదుపును పాటించాలని, బ్యాంకు ఖాతాల్లో నిల్వలు చేయాలని సూచించారు. సమావేశంలో ప్లాక్ కౌన్సిలర్ ప్రేమ్ రావు, ఖాతాదారులు, బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న నలుగురి అరెస్టు

మంచిర్యాల అర్బన్, జూలై 30 : గంజాయి తరలిస్తున్న నలుగురిని పట్టణంలోని రైల్వేస్టేషన్ సమీపంలో పట్టుకున్నట్లు పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. పట్టణానికి చెందిన భుక్యా సారయ్య అలియాస్ సాయి, అల్మేకర్ శ్యామ్ అలియాస్ మేస్త్రీ, వెంకటేష్‌లు గంజాయికి బానిసయ్యారు. పనిచేయగా వచ్చిన డబ్బులు సరిపోక రెండు, మూడు నెలల నుంచి బల్లార్షాకు చెందిన రిజ్వాన్ అనే పాన్ షాపు నిర్వాహకుడి నుంచి కిలో గంజాయి రూ.16వేలకు కొనుగోలు చేసి మంచిర్యాలకు తీసుకువచ్చి 20 గ్రాముల ప్యాకెట్‌ను రూ.200లకు విక్రయిస్తున్నారని తెలిపారు. ఈ నెల 28న నిందితులు ముగ్గురు రిజ్వాన్‌కు గంజాయి కావాలని అడుగగా మంచిర్యాల రైల్వేస్టేషన్ దగ్గరకు తీసుకువస్తానని తెలిపాడు.

రిజ్వాన్ కిలో గంజాయి తీసుకువచ్చి అరకిలో ప్యాకెట్‌ను రూ.8వేలకు అమ్మి, ఇంకో ప్యాకెట్‌ను గోదావరిఖనిలో ప్రేమ్ అనే వ్యక్తికి ఇచ్చేందుకు వెళ్తున్నానని చెప్పాడన్నారు. స్టేషన్‌లో వీరు అనుమానాస్పదంగా కనిపించగా పట్టుకొని 1100 గ్రాముల గంజాయి, రూ.4వేల నగదు, నాలుగు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు. వీరి ఫోన్లను పరిశీలించగా మంచిర్యాల, సీసీసీ, నస్పూర్, శ్రీరాంపూర్‌లకు చెందిన చాలా మంది గంజాయి సేవించే వ్యక్తుల నెంబర్లు ఉన్నట్లు గుర్తించామన్నారు. కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఈ సందర్భంగా సీఐ తెలిపారు.

ఫిట్స్‌తో యువకుడు మృతి



శ్రీకాంత్ (ఫైల్)

బెల్లంపల్లి(తాండూర్), జూలై 30: తాండూర్‌లోని శివాజీనగర్‌కు చెందిన ఉప్పట్ల శ్రీకాంత్(24) ఫిట్స్‌తో మృతి చెందినట్లు ఎస్ఐ కిరణ్‌కుమార్ తెలిపారు. శ్రీకాంత్ కొన్నేళ్ళుగా ఫిట్స్ వ్యాధితో బాధపడుతున్నాడు. సోమవారం సాయంత్రం పొలంలో వరినారు పెట్టడానికి వెళ్లి ఫిట్స్ వచ్చి పడిపోయాడు. గమనించిన కుటుంబీకులు ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతిచెందాడు. మృతుడి తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ట్రైబల్ ఆఫైర్ సెక్రెటరీని కలిసి చైర్మన్

దండేపల్లి, జూలై 30: ఢిల్లీలో మినిస్టర్ ఆఫ్ ట్రైబల్ అఫైర్ సెక్రెటరీ విభునాయర్‌ను వారి కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర గిరిజన ఆర్థిక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ కోట్నాక తిరుపతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేశారు. రాష్ట్రంలో గిరిజనుల అభివృద్ధికి ప్రతిపాదనలను విభునాయర్ దృష్టికి తీసుకెళ్ళారు.

కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించారో బహిరంగ పర్చాలి



మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఏసీసీ, జూలై 30: కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రాష్ట్రానికి ఎన్ని నిధులు కేటాయించిందో ప్రజలకు బహిరంగ పర్చాలని కాంగ్రెస్ జిల్లా అధికార ప్రతినిధి సిరిపురం రాజేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే నివాసంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు ఎమ్మెల్యే ప్రేంసాగర్‌రావు అభివృద్ధి కోసం నిధులు తేలేదని తప్పుడు విమర్శలు చేయడం తగదని హితవు పలికారు. గోదావరి, రాళ్లవాగు, తోళ్లవాగులకు కరకట్టల నిర్మాణం, ఎత్తిపోతల పథకం, మాతా శిశు ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి నిర్మాణానికి అనుమతులు, నిధులు తెచ్చారని గుర్తు చేశారు. అధికారంలోకి వచ్చి 8నెలలు గడవక ముందే ఎమ్మెల్యేపై కావాలని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసిందని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని గాడిలో పెట్టడం కత్తిమీద సాములా మారిందన్నారు. నాయకులు పూదరి తిరుపతి, తూముల నరేష్, వేములపల్లి సంజీవ్, హేమలత, పెంట రజిత తదితరులు పాల్గొన్నారు.

నాణ్యతతో పనులు చేపట్టాలి



పోస్టర్లను విడుదల చేస్తున్న ఎంపీడీవో సత్యనారాయణ

జైపూర్, జూలై 30 : అమ్మఆదర్శ కమిటీల ఆధ్వర్యంలో పాఠశాలల్లో చేపడుతున్న పనులను నాణ్యతతో చేపట్టాలని ఎంపీడీవో సత్యనారాయణ పేర్కొన్నారు. మంగళవారం రామారావుపేట గ్రామంలోని పాఠశాలలో పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని మంచి ఆహారం అందించాలని, ఆటా పాటలతో విద్య నేర్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి ఖర్జూర, వెదురు, ఈత, నీలగిరి మొక్కలను మాత్రమే పెంచాలని ఫీల్డ్ అసిస్టెంట్‌కు సూచించారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ విద్యాసాగర్, ఎంపీవో శ్రీపతి బాపు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటింటా ఇన్నోవేటర్‌పై అవగాహన

జైపూర్, భీమారం మండలాల పంచాయతీ కార్యదర్శులకు ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంపై మంగళవారం ఐకేపీ కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కో ఆర్డినేటర్ రాకేష్, ఎంపీడీవో సత్యనారాయణలు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి పౌరుడు ఒక ఇన్నోవేటర్ కావాలని, మన పనిని సౌకర్యంగా చేసుకునేందుకు కొత్త ఆలోచనలను ఆగస్టు 3లోగా తెలియజేయాలన్నారు. ఇందుకు అనుగుణంగా గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీవో శ్రీపతి బాపురావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా కాలనీలు

- అనారోగ్యాల బారినపడిన ప్రజలు
- పెరిగిన పాముల సంచారం



కాలనీలో పెరిగిన పిచ్చి మొక్కలు

మందమర్రి టౌన్, జూలై 30: పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుధ్య పనులు పడకేశాయి. రెండో జోన్‌లోని సరస్వతి శిశుమందిర్ ఏరియా కాలనీలో డ్రైనేజీలు కనిపించకుండా పిచ్చి మొక్కలు పెరిగి దుర్గంధం వెదజల్లుతుందని కాలనీవాసులు వాపోతున్నారు. పాముల సంచారం పెరిగిందని భయాందోళనకు గురవుతున్నారు. సింగరేణి సంబంధిత అధికారులతో పాటు మున్సిపల్ అధికారులకు చెప్పినా పట్టించుకోవడం లేదని పేర్కొన్నారు. క్రిమికీటకాలు వృద్ధి చెంది వ్యాధుల బారిన పడుతున్నామన్నారు. పన్నులు చెల్లిస్తున్నా సిబ్బంది కన్నెత్తి చూడడం లేదని పేర్కొంటున్నారు. మూసివేసిన లయోల పాఠశాల సమీపంలో గల కాలనీలు, డ్రైనేజీలు దుర్గంధం వెదజల్లుతున్నాయని వార్డు ప్రజలు వాపోతున్నారు. పిచ్చి మొక్కలు ఉండడంతో పాములు నివాసాల్లోకి చొరబడుతున్నాయని పేర్కొన్నారు. సోమవారం ఇంట్లో టీవీ చూస్తుండగా దురిశెట్టి సాధనను పాము కాటు వేయడంతో మృతి చెందింది. మున్సిపల్, సింగరేణి కార్యాలయాల వద్ద ఆందోళనలు చేపడతామని పలువురు పేర్కొంటున్నారు.

జిల్లా ఆసుపత్రిని సందర్శించిన డీఎంహెచ్‌వో

మంచిర్యాల అర్బన్, జూలై 30 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి (జీజీహెచ్)ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికాకి డాక్టర్ వనిత మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె పలు వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు.

జపాన్ ఇంటర్నేషనల్ సైన్స్ ఎక్ఛేంజ్ ప్రోగ్రాంకు విద్యార్థిని ఎంపిక

ఏసీసీ, జూలై 30: సకురా ఇంటర్నేషనల్ సైన్స్ ఎక్ఛేంజ్ ప్రోగ్రాం జపాన్‌కు మంచిర్యాల కేజీబీవీ విద్యార్థిని విద్యాసింగ్ ఎంపికైంది. రాష్ట్ర వ్యాప్తంగా మంగళవారం హైదరాబాద్‌లో జిల్లాకు ఒక్కరు చొప్పున ఎంపిక చేసి ఓరల్ టెస్టు, ఇంటర్వ్యూల ద్వారా ప్రతిభ కలిగిన నలుగురు విద్యా ర్థులను ఎంపిక చేశారు.

పోస్టాఫీసులో సిబ్బంది కొరత



దండేపల్లి సబ్ పోస్టాఫీసు కార్యాలయం

దండేపల్లి, జూలై 30: పోస్టాఫీసులో సిబ్బంది కొరతతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దండేపల్లి సబ్ పోస్టాఫీసు పరిధిలోని 3 బ్రాంచి కార్యాలయాలు ఉండగా అందులో 9మంది బీపీఎంలు, 3 డాకోసేవక్‌లు పని చేయాల్సి ఉంది. తాళ్లపేట, ద్వారక బీపీఎంలు కాగా, నెల్కివెంకటాపూర్ బీపీఎం బదిలీపై వెళ్లారు. దీంతో మూడు బీపీఎం పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దండేపల్లిలో రెండు, వెంకటాపూర్‌లో ఒక డాకోసేవక్ పోస్టులు ఖాళీలు అయ్యాయి. దీంతో గ్రామాల్లో తపాల సేవలకు సిబ్బంది కొరత ఏర్పడింది. తపాల శాఖ ఉన్నత ఉన్నతాధికారులు స్పందించి ఖాళీలను భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఇండియన్ పోస్టల్ పేమెంట్ బ్యాంకు (ఐపీబీ) సేవలతోపాటు ఆసరా పింఛన్ల పంపిణీ, ఉపాధి కూలీ డబ్బుల చెల్లింపులు, బాలఆధార్, ఆధార్‌కు ఫోన్ నంబర్ లింక్, పీఎల్ఐ, ఆర్‌పీఎల్ఐ. ఆర్‌డి, తదితర సేవలకు ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. నెల నెల వచ్చే ఆసరా పింఛన్లు, ఉపాధి డబ్బుల కోసం పక్క గ్రామాలకు వెళ్లి తీసుకోవాల్సి వస్తోంది.

సిబ్బంది కొరత వాస్తవమే..

గురువయ్య పోస్టుమాస్టర్ దండేపల్లి



దండేపల్లి సబ్‌పోస్టాఫీసు పరిధిలోని మూడు బీపీఎంలు, మూడు డాకోసేవక్ పోస్టులు ఖాళీ ఉన్నాయి. గ్రామాల్లో సేవలందించేందుకు కొంత ఇబ్బందులు తలెత్తున్న మాట వాస్తవమే. సాధ్యమైనంత వరకు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమీప గ్రామాల బీపీఎం, డాకోసేవక్ సిబ్బందిని సర్దుబాటు చేసి సేవలు అందిస్తున్నాం.

విద్యార్థులకు నగదు బహుమతి

మంచిర్యాల అర్బన్, జూలై 30: మంచిర్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్ ధరణికోట వేణుగోపాల్ సహకారంతో వారి తండ్రి ధరణికోట రాములు జ్ఞాపకార్థం సాయికుంటలో గల లయన్స్‌క్లబ్ దత్తత ప్రభుత్వ పాఠశాలలో గతేడాది 10వ తరగతిలో అధిక మార్కులు సాధించిన ఎండి.ఆరీఫ్, డి.ఉదయ్ కిరణ్, గజానంద్, మహేష్, ఆమన్‌లకు మంగళవారం నగదు బహుమతులను అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫాతిమా మేడం, చంద్రమౌళి, వి మధుసూదన్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

మట్కా ఆడిన ఒకరిపై కేసు నమోదు

కాగజ్‌నగర్ టౌన్, జూలై 30: కాగజ్‌నగర్ ద్వారకనగర్‌లో మట్కా ఆడిన కత్తెరపాక సృజన్‌పై మంగళవారం కేసు నమోదు చేసినట్టు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. న సమాచారం మేరకు ద్వారకనగర్‌లోని సృజన్‌ను తనిఖీ చేయగా, సెల్ ఫోన్‌లో మట్కా ఆడుతున్నట్టు తేలిందన్నారు. అతడి వద్ద రూ.5000 స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు ఆయన వివరించారు. ఈ టాస్క్‌లో ఎస్సై వెంకటేష్, పీసీలు మధు, రమేశ్ పాల్గొన్నట్టు తెలిపారు.

టీజీఎఫ్‌డీసీ కాగజ్‌నగర్ డివిజన్‌కు ఎఫ్ఎస్‌సీ సర్టిఫికెట్

కాగజ్‌నగర్, జూలై 30: తెలంగాణ అభివృద్ధి సంస్థ(టీజీఎఫ్‌డీసీ) కాగజ్‌నగర్ డివిజన్‌కు ప్రతిష్టాత్మకమైన ఫారెస్టు స్టీవార్డ్ కౌన్సిల్ సర్టిఫికెట్‌ను మంగళవారం ప్రకటించారు. ఎఫ్‌డీసీలో చేపడుతున్న అన్ని రకాల పనుల్లో సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ నాణ్యమైన సేవలు అందిస్తున్నందుకు ఈ సర్టిఫికెట్ లభించినట్టు డివిజనల్ మేనేజర్ శ్రావణి, కాగజ్‌నగర్ ప్లాంటేషన్ మేనేజర్ సురేష్ కుమార్ ప్రకటించారు. స్టీవార్డ్ కౌన్సిల్ సర్టిఫికెట్ ప్రకటించిన సందర్భంగా డివిజనల్ మేనేజర్ శ్రావణిని మంగళవారం సాయంత్రం డిప్యూటీ రేంజర్ అధికారి ఝాన్సీ, ఇతర సిబ్బంది అభినందించారు.

బీసీ కులగణన చేపట్టాలి



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న బీజేపీ నాయకులు

ఆసిఫాబాద్, జూలై 30: బీసీ కులాలకు అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే రాష్ట్రంలో కులగణన చేపట్టాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. బీసీ కుల గణన చేపట్టాలని డిమాండ్ చేస్తూ మంగళవారం కలెక్టరేట్ ఎదుట బీజేపీ నాయకులు డిమాండ్ చేవారు. ఈ సందర్భంగా ఆయన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలల్లో బీసీ కుల గణన చేసి బీసీ కమి షన్‌నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్‌లు పెంచుతామని చెప్పారని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతం నుంచి 42 శాతానికి పెంచుతామని హామి ఇచ్చారన్నారు. గొల్ల కుర్మలకు వంద రోజుల్లో రెండో దశ గొర్రెల పంపిణీకి సంబంధించిన రూ. 2 లక్షలు లబ్ధిదారులకు బ్యాంకు ఖాతాల్లో వేస్తామని మోసం చేశారని మండిపడ్డారు. బీసీ సబ్ ప్లాన్‌కు తగిన నిదులు మంజూరు చేసేందుకు మొదటి అసెంబ్లీ సెషన్‌లోనే చట్ట బద్దమైన హోదాతో జ్యోతిరావుపూలే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేస్తామని అన్నారని చెప్పారు. ఏడాదికి రూ20 వేల కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్నా నిధుల విషయమై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. ముదిరాజ్, గంగపుత్ర, గౌడ, మున్నూరు కాపు, పద్మశాలి, విశ్వకర్మ, రజక ఇతర సామాజిక వర్గాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. కార్యక్రమంలో సత్యనారాయణ, మల్లికార్జున్, విశాల్, తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన రాకపోకలు

- వరదనీటిలో మునిగిన బ్రిడ్జి - రాకపోకలకు గ్రామస్థుల అవస్థలు



నీట మునిగిన తలాయి గ్రామ సమీపంలోని వంతెన

బెజ్జూరు, జూలై 30: బెజ్జూరు మండల సరిహద్దుల్లో ప్రవహిస్తున్న ప్రాణహిత నది వరద ఉధృతి మంగళవారం ఉదయం పెరుగడంతో తలాయి- సోమిని గ్రామాల మధ్య ఉన్న వంతెన మునిగి రాకపోకలు నిలిచిపోయాయి. దీంతో తలాయి, తిక్కపల్లి, భీమారం గ్రామాల ప్రజలు అవస్థలు పడ్డారు. కాగా సాయంత్రానికి వరద ఉధృతి కొంత మేర తగ్గిందని స్థానికులు చెబుతున్నారు. మహారాష్ట్రలోని ఎగువ ప్రాంతంలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తివేసి నీటిని వదిలి పెట్టడంతో ప్రాణహిత నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో గ్రామాలకు వెళ్లే రోడ్లపై వరద నీరు భారీగా చేరడంతో రాక పోకలు స్తంభించాయి.

తగ్గుముఖం పట్టిన ప్రాణహిత

దహెగాం, జూలై 30: మండల సరిహద్దుల్లో ప్రవహిస్తున్న ప్రాణహిత మంగళ వారం తగ్గుముఖం పట్టింది. మండలంలోని రాంపూర్, మొట్లగూడ, టేపర్‌గాం, దుబ్బగూడ గ్రామాల్లో లోతట్టు ప్రాంతాల్లో సాగు చేసిన పత్తి పంట తేలింది.

అనారోగ్యంతో డిగ్రీ విద్యార్థిని మృతి

ఆసిఫాబాద్, జూలై 30: జిల్లా కేంద్రంలోని గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుమరం లక్ష్మి(19) అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం రాత్రి మృతి చెందింది. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం..మండలంలోని మోవాడ్ గ్రామానికి చెందిన కుమరం జంగు-సావిత్రిబాయిల కూతురు లక్ష్మి పట్టణంలోని గిరిజన మహిళ డిగ్రీ కళాశాలలో డిగ్రీ ద్వితీయ సంవత్సరం చదువుతోంది. గత శనివారం లక్ష్మి జ్వరంతో పాటు శ్వాస సంబంధిత వ్యాధితో బాధ పడుతుండగా కళాశాల సిబ్బంది తల్లిదండ్రులకు సమాచారం అందించి ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించారు. మళ్లీ ఆదివారం ఇబ్బంది తలెత్తడంతో మంచిర్యాలకు తరలించాలని వైద్యులు సూచించారు. తల్లిదండ్రులు మంచిర్యాలకు కాకుండా స్థానికంగా ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. ఇంటికి తీసుకువెళ్లె క్రమంలో లక్ష్మి మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు.

సమస్యలు పరిష్కరించాలి

ఆసిఫాబాద్, జూలై 30: సివిల్ సప్లయి జిల్లా అధికారి కార్యాలయంలో హమాలీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, పెంచిన నూతన రేట్లను అమలు చేయాలని జిల్లా అధికారికి మంగళవారం వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఉపేందర్, దివాకర్, సుధాకర్, రాజన్న, దత్తు, దివాకర్, మోహన్, నవీన్ పాల్గొన్నారు.

ఇసుక డంప్‌లు స్వాధీనం

సిర్పూర్(టి), జూలై 30: సిర్పూర్(టి) మండలం రుద్రారం గ్రామ శివారులోని రషీద్‌కు చెందిన భారత్ పౌల్ట్రీ ఫాంలోని ఖాళీ స్థలంలో ఎలాంటి అనుమతులు లేకుండా ఉంచిన 12 ట్రాక్టర్ల అక్రమ ఇసుక డంప్‌ను మంగళవారం స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై దీకొండ రమేష్ తెలిపారు., ఆధారాలు లేకుండా డంప్ చేయడంతో రెవెన్యూ అధికారి జుగాదిరావ్‌తో కలిసి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు.

● సంక్షిప్తం..

● ఆసిఫాబాద్: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు జన్మదినం సందర్భంగా జిల్లా ఆసుపత్రిలో లయన్స్ క్లబ్ సభ్యులు అన్నదాన కార్య క్రమం నిర్వహించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఉబెద్‌బీన్ యాహియా, శంకర్, వేణుగోపాల్, రమణారెడ్డి, వెంకన్న, వినాయక్‌రావు, శంకర్, మల్లేష్ పాల్గొన్నారు.

● ఆసిఫాబాద్ రూరల్: జిల్లా కేంద్రంలోని సందీప్ నగర్‌లో పోచమ్మ బోనాలు నిర్వహించారు. కార్యక్ర మంలో రవి, కీర్తి రేణుక, సిరికొండ నీల, పోశక్క, ఎన్న పుష్ప, రాపర్తి చిలుకమ్మ, అమ్మక్క పాల్గొన్నారు.

- నిరుద్యోగ యువత టాస్క్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న బ్యాంక్ పోటీ పరీక్షల శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా టాస్క్ రీజనల్ సెంటర్ మేనేజర్ సాయికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.ఆగస్టు 5 నుంచి టాస్క్ ఆధ్వర్యంలో బ్యాంకుకు సంబంధించిన పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇవ్వనున్నామని తెలిపారు. యువతీ, యువకులు వివరాలకు 95027864 38లో సంప్రదించాలని సూచించారు.

● వాంకిడి: వాంకిడి మాజీ జడ్పీటీసీ అజయ్‌కు మార్‌ను ఓయూ టీఆర్ఎస్వీ నాయకుడు రాజ్‌కుమార్, నాయకులు గొల్ల, వినోద్ తదితరులు సన్మానించారు.

- వాంకిడి నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన రి యాజ్ అలీని రేషన్ డీలర్లు జయంత్‌కుమార్, రషీద్ పాషా, సోమేశ్వర్, రాంబాబు సన్మానించారు.

● కాగజ్‌నగర్: కాగజ్‌నగర్ ఇందిరా మార్కెట్‌లోని అప్నా బజార్ దుకాణంలో సోమవారం రాత్రి విద్యుదాఘాతంతో సామగ్రి కాలిపోయింది. రూ.10లక్షల మేర ఆస్తి నష్టం జరిగిందని, యాజమాని షఫీ తెలిపాడు. అధికారులు ఆదుకోవాలని కోరాడు.

- ఐఏఎస్ అధికారి స్మితా సబర్వాల్ దివ్యాంగులపై చేసిన వ్యాఖ్యలు సరికాదని చైతన్య వికలాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎండీ ఖయ్యూం అన్నారు. స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం చైతన్య వికలాంగుల సంక్షేమ సంఘం సభ్యులు డీఎస్పీ కరుణాకర్‌కు వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో రమాకాంత్, మాజీద్, పాషా, సత్యనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

● జైనూర్: గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల బిల్లులు ప్రభుత్వం మంజూరు చేయాలని లంబా డా ఐక్య వేదిక జిల్లా అధ్యక్షుడు జాదవ్ గణపత్ నాయక్ కోరారు.

- వర్షాల కారణంగా ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతలను ఎస్ఐ సందీప్‌కుమార్ స్థానికంగా ట్రాక్టర్ల యజమానులతో మాట్లాడి మట్టి వేసి పూడ్చివేయించారు.

● రెబ్బెన: సోనాపూర్ గ్రామంలో యువకులకు వాలీబాల్ కిట్‌ను ఎస్సై చంద్రశేఖర్ అందజేశారు. అనుమానాస్పవ్యక్తులు తిరిగితే సమాచారం అందించాలని కోరారు.

● సిర్పూర్(టి): సిర్పూర్(టి) మండలం న్యూకాలనీలో ఉపాసి లక్ష్మి బాయికి చెందిన ఇంటి పైకప్పు మంగళవారం వర్షానికి కుప్ప కూలింది. ఆ సమయంలో ఎవరు లేక పోవడంతో ప్రమాదం తప్పింది. అధికారులు ఆదుకోవాలని లక్ష్మిబాయి కోరింది.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కాగజ్‌నగర్, జూలై 30: సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని రూరల్ ఎస్సై సోనియా అన్నారు. మైనార్టీ కళాశాలలో సైబర్‌నేరాలపై మంగళవారం నిర్వహించిన అవగాహన సదస్సులో ఎస్సై మాట్లాడారు. ఆన్‌లైన్‌లో అధికంగా సైబర్ నేరాలు జరుగుతున్నాయని చెప్పారు. ఏటీఎం కార్డు నంబరు, బ్యాంకు వాళ్లమంటూ చెప్పినా నమ్మవద్దన్నారు. సైబర్ నేరగాళ్లతో మోసపోతే 1930 నంబరు ఫిర్యాదు చేయాలన్నారు. ఈ సందర్భంగా కళాజాతా బృంద సభ్యులు పాటలు, నాటికల ద్వారా అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాజాత బృంద సభ్యులు రాంచందర్, రోహిత్, వెంకటేష్, చంద్రశేఖర్, రజిత, సంఘవి పాల్గొన్నారు.

విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలి


వంటశాలను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా

కెరమెరి, జూలై 30: ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా అన్నారు. హట్టి, అనార్‌పల్లి(బి) ఆశ్రమ పాఠశాలలు, కెరమెరి ప్రభుత్వ ఆసుపత్రి, అంగన్‌వాడీ కేంద్రాలను మంగళవారం ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న విద్య, వైద్యం, భోజనంపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయులు అటెండెన్స్, స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పీఓ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ప్రతి రోజు మెనూ ప్రకారం పోషక విలువలు గల ఆహారాన్ని అందించాలన్నారు. సబ్జెక్టుల వారీగా విద్యా ర్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధించారు. సబ్జెక్టుల వారీగా ప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. వర్షాల నేపథ్యంలో దోమల వల్ల వ్యాపించే డెంగ్యు, మలేరియా వంటి వ్యాధులు ప్రబల కుండా వసతి గృహ పరిస రాల్లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూడాలని సూచించారు.

సమస్యలను వెంటనే పరిష్కరించాలి


దీక్షకు మద్దతు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

కాగజ్‌నగర్, జూలై 30: మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని బీఆర్‌ఎస్ పార్టీ సిర్పూరు నియోజకవర్గ కన్వీనర్ లెండు గురే శ్యాంరావు తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ఎదుట నిరసన చేస్తున్న కాంట్రాక్టు పారిశుధ్య కార్మికులకు మంగళవారం మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. మున్సిపల్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పట్టించుకునే వారే కరువయ్యారని చెప్పారు. పీఎఫ్ బకాయిలు రూ.2 కోట్ల మేర ఉందన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దాసరి నరేందర్, నక్క మనోహర్, రాజ్ కుమార్, అంబాల ఓదెలు, రాజుతో పాటు కాంట్రాక్టు కార్మికులు శంకర్, సంజీవ్, మల్లేష్, రమేష్, శంకరమ్మ పాల్గొన్నారు.

'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన

డ్రైనేజీల్లో దోమల మందు పిచికారి

పెంచికలపేట, జూన్ 30: పెంచికలపేట మండలంలోని బొంబాయిగూడ గ్రామంలో అధికారులు మంగళవారం ప్రధాన కూడళ్లలో, డ్రైనేజీల్లో దోమల మందు పిచికారి చేశారు. వర్షం నీరు నిలిచి పారిశుధ్యం అస్తవ్యస్తంగా మారిందని మంగళవారం 'ఆంధ్రజ్యోతి' జిల్లా సంచికలో 'దోమలకు నిలయాలుగా పరిసరాలు' అనే వార్త కథనానికి అధికారులు స్పందించారు. ఈ మేరకు గ్రామంలోని వర్షం నీరు నిలిచిన లోతట్టు ప్రాంతాలు, ప్రధాన కూడళ్లు, డ్రైనేజీలలో ఆయిల్ బాల్స్ వేయడంతో పాటు దోమల మందు పిచికారి చేయించారు.

చేప పిల్లల పంపిణీకి కసరత్తు



- జిల్లాలో 1.45 కోట్లు విడుదలకు కార్యాచరణ
- నాలుగు ప్రాజెక్టులు, 177 చెరువుల ఎంపిక
- జిల్లాలో 60 మత్స్య సహకార సంఘాలు
- ఆగస్టులో వదిలేందుకు అధికారుల ప్రణాళిక

జిల్లా వ్యాప్తంగా ఇటీవల విస్తారంగా వర్షాలు కురువడంతో చెరువులు, కుంటలు, చిన్న నీటి పారుదల ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. దీంతో మత్స్యశాఖ అధికారులు చేప పిల్లల పంపిణీకి కసరత్తు ప్రారంభించారు. జిల్లాలో మొత్తం 181 జలాశయాలను గుర్తించారు.

ఆసిఫాబాద్ రూరల్, జూలై 30: జిల్లాలో జూలై నెలల్లో విస్తారంగా వర్షాలు కురిశాయి. చెరువులు, కుంటలు, ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. దీంతో కుమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఈ ఏడాది చేప పిల్లలను వదిలేందుకు మత్స్యశాఖ అధికారులు కసరత్తు ప్రారంభించారు. ఈ మేరకు మత్స్యశాఖ ఉన్నతాధికారులు ప్రణాళికలను సిద్ధం చేస్తున్నారు. ఇటివలే ప్రభుత్వం ఇందుకు సంబంధించిన నిధులు విడుదల చేసిన నేపథ్యంలో అధికారులు పంపిణీకి చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో ఉన్న చెరువులు, ఏయే చెరువుల్లో చేపపిల్లలు వదలాలి అనే విషయాలను గుర్తించారు. ఇందుకు సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపారు. ప్రభుత్వం టెండరు దరఖాస్తులు ఆహ్వానించింది. ఆగస్టులో చేప పిల్లలను వదిలేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. జిల్లాలో 4 ప్రాజెక్టులను, 11 పెద్ద చెరువులను, 166 చిన్న చెరువులను ఎంపిక చేశారు. ఈ ఏడాది 1.45 కోట్ల చేప పిల్లలు వదలాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో 60 మత్స్య సహకార సంఘాలు ఉన్నాయి. వీటిలో 3,500 మంది సభ్యులు ఉన్నారు.

లక్ష్యం మేరకు..

కుమరంభీం జిల్లాకు 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ మత్స్య పారిశ్రామిక విధానం కింద లక్ష్యాలను నిర్ణయించారు. ఇందులో మొత్తం 181 జలాశయాలను గుర్తించారు. ఇందులో నాలుగు రిజర్వాయర్లతో కలుపుకుని 11 పెద్ద జలాశయాలు, 166 చెరువులు, కుంటలు ఉన్నాయి. ఇందుకు అను గుణంగా అయా జలాశయాల్లో 35ఎంఎం నుంచి 40 ఎంఎం, 80 ఎంఎం నుంచి 100 ఎంఎం వరకు పొడవు కలిగిన 1.45 కోట్ల లక్షల చేప పిల్లలను జారవిడడం లక్ష్యంగా పెట్టుకున్నారు.


ప్రణాళికలు సిద్ధం చేస్తున్నాం..

రాందన్, జిల్లా ఇన్‌చార్జి మత్స్యశాఖ అధికారి


జిల్లాలోని ఆయా ప్రాజెక్టులు, చెరువులలో చేప పిల్లలను జార విడిచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశాం. జిల్లాలలోని ప్రాజెక్టులు, చెరువులలో 1.45 కోట్ల చేప పిల్లలను వదిలేందుకు లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆగస్టులో చేప పిల్లలను వదిలి పెట్టేందుకు ప్రణాళిక రూపొందించాం.

కుల వృత్తుల బలోపేతానికి..

గ్రామీణ స్థాయిలో ఉంటున్న కుల వృత్తులను ఆర్థికంగా మరింత బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోంది. కుల వృత్తులను ప్రోత్సహించేందుకు చేప పిల్లల పంపిణీ లాంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోంది. వందశాతం సబ్సిడీపై చేప పి ల్లలు పంపిణీ చేసి చెరువుల్లో వదిలి మత్స్యకారులకు ఉపాధి కల్పించేం దుకు రాష్ట్ర ప్రభుత్వం చేప పిల్లల పంపకాన్ని చేపట్టింది. అందులో భాగంగా ఈ ఏడాది కూడా జిల్లాలో ఉచితంగా చేప పిల్లల పంపిణీకి అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ మేరకు జిల్లాలోని చెరువులు, జలశయాల్లో చేప పిల్లల సరఫరాకు సీడ్ ఫాంల నుంచి ఈ నెల 15 నుంచి 23 వరకు బిడ్లు వేసేందుకు గడువు విధించారు. టెండర్లలలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలువురు సరఫరా దారులు బిడ్‌లను దాఖలు చేశారు. త్వరలోనే టెండర్లను తెరిచి తక్కువ కోట్ చేసిన వారికి టెండర్లను కేటాయించనున్నట్లు అధికారులు చెబుతున్నారు. టెం డర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి కాంట్రాక్టర్లు దాఖలు చేసిన వివరాలను పరిశీలిస్తారు.


కుమరంభీం ప్రాజెక్టు

ప్రణాళికాబద్ధంగా రెండో విడత రుణమాఫీ


రైతులకు చెక్కులను అందజేస్తున్న కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూలై 30: రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన రెండో విడత రుణ మాఫీ పథకాన్ని జిల్లాలో ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. హైదరాబాద్ నుంచి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మం త్రులతో కలిసి రెండో విడత రుణమాఫీ పథకాన్ని మంగళవారం వర్చువల్ విధానం ద్వారా విడుదల చేశారు. ఈ నేపథ్యంలో జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ దీపక్ తివారి, జిల్లా వ్యవసాయాధికారి శ్రీనివాస్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రాజేశ్వర్‌జోషిలతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రెండో విడతలో లక్ష నుంచి రూ.1.50 లక్షల వరకు రుణం మాఫీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. జిల్లాలో రెండో విడత రుణమాఫీ పథకంలో 14,623 మంది రైతులకు రూ.153 కోట్లు అందించనున్నామని తెలిపారు. ఏక మొత్తంలో రైతుల ఖాతాలలో ఈ నిధులు జమ అవుతాయని చెప్పారు. బ్యాంకు అధికారులు, వ్యవసాయాధికారులు సమన్వయంతో వ్యవహరించి బ్యాంకులలో రద్దీ లేకుండా చూడాలని సూచించారు. . రైతులు ఏదైనా సమాచారం కోసం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూం, మండల వ్యవసాయాధికారులను సంప్రదించవచ్చన్నారు. అనంతరం రూ.153 కోట్ల రుణమాఫీ చెక్కును అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఐదుగురు రైతులకు మాఫీ చెక్కులను కలెక్టర్ అందజేశారు. కార్యక్రమంలో బ్యాంకు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ

ఆసిఫాబాద్ రూరల్, జూలై 30: అంగన్‌వాడీ కేంద్రాలలో తీవ్ర పోషకాహార లోపం ఉన్న పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాని జిల్లా సంక్షేమ శాఖాధికారి భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఆదివాసీ భవన్‌లో మంగళవారం జిల్లా మహిళా అభివృద్ధి, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో యూనిసెఫ్ వారి సమన్వయంతో నిర్వహించిన ఒక్క రోజు శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పిల్లల సంరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. పిల్లలకు సకాలంలో మెనూ ప్రకారం పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించి వారి ఆరోగ్య స్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించనున్నామని తెలిపారు. వారికి సమయా ను సారంగా పౌష్టికా హారంతో పాటు అవసరమైన మందులను అందించి సాధా రణ స్థితికి తీసుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో యూని సెఫ్‌ప్రతినిధులు ఖ్యాతితివారి, రేష దేశాయ్, నరసింహారావు సీడీపీ వోలు, సూపర్‌వైజర్లు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఎంఎల్‌హెచ్‌పీలు, సీహెచ్‌వోలు పాల్గొన్నారు.

కరపత్రాల ఆవిష్కరణ

ఆసిఫాబాద్ రూరల్, జూలై 30: ఢిల్లీలో ఆగస్టు 6న చేపడుతున్న దీక్షను సంబంధించిన కరపత్రాలను మంగళవారం జిల్లా కేంద్రంలో టీఎస్‌ఎమ్మార్పీఎస్ నాయకులు ఆవిష్క రించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీక రణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేవారు. టీఎస్ఎ మ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆగస్టు 6న దీక్ష చేపట్టబోతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నరేష్, రాజు, హరీష్, పవన్, యూసు ఫ్, మైమద్, శేఖర్, సాయి పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల ముందస్తు అరెస్టు

కాగజ్‌నగర్, జూలై 30: చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లుతున్న ఆశా వర్కర్లను కాగజ్‌నగర్ పోలీసులు అరెస్టు చేశారు. వీరితో పాటుసీపీఎం నాయకులను కూడా అదుపులోకి తీసుకున్నారు. సీపీఎం నాయకుడు ముంజం ఆనంద్ కుమార్ మాట్లాడుతూ న్యాయమైన హక్కుల సాధనకు చలో హైదరాబాద్ కార్యక్రమానికి వెళ్లుతుంటే పోలీసులతో అదుపులోకి తీసుకోవడం సరికాదన్నారు. . అనంతరం సొంత పూచికత్తుపై వదిలి పెట్టారు.

తహసీల్దార్‌గా మునావర్ షరీఫ్

చింతలమానేపల్లి, జూలై 30: చింతలమానేపల్లి తహసీల్దార్‌గా మునావర్ షరీఫ్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. మునావర్ షరీఫ్ కలెక్టర్ కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై చింతలమానేపల్లికి వచ్చారు. కొత్తగా వచ్చిన తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది స్వాగతం పలికారు. ఆయన గతంలో సైతం ఇక్కడ తహసీల్దార్‌గా పని చేశారు.



బొగ్గు గనుల వేలం రద్దు చేయాలి


ఎర్రా సెంటర్‌లో అభివాదం చేస్తున్న నాయకులు

శ్రీరాంపూర్, జూలై 30: సింగరేణికి చెందిన బొగ్గు బ్లాకుల వేలంను రద్దు చేయాలని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, ఎన్ భూపాల్, పి ఆశయ్య అన్నారు. బెల్లంపల్లిలో సోమవారం ప్రారంభమైన సింగరేణి పరిరక్షణ యాత్ర మంగళవారం శ్రీరాంపూర్ ఏరియాలోని గనులు, కాలనీలు, సెంటర్లలో కొనసాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కేంద్ర ప్రభుత్వం బొగ్గు బ్లాకుల వేలం వేయడం సరికాదన్నారు. ప్రైవేటు వ్యక్తుల చేతుల్లోకి గనులు వెళ్లే కార్మికులకు సరియైన వేతనాలు అందవని, పర్మనెంట్ ఉద్యోగులు ఉండరని తెలిపారు. తెలంగాణలోని నాలుగు గనులు సింగరేణికి కేటాయిస్తే వేల మందికి ఉపాధి లభిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభు త్వం కలుగజేసుకొని వేలం నిలిపివేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలన్నారు. అఖిలపక్ష నాయకులను తీసుకువెళ్లి కేంద్రం ప్రభుత్వంతో మాట్లాడి సింగరేణి గనుల వేలంను రద్దు చేయించాలని డిమాండ్ చేశారు. ఆయా కార్యక్రమాలలో సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి మందా నర్సింహరావు, సీపీఎం జిల్లా కార్యదర్శి సంకె రవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, దూలం శ్రీనివాస్, గోమాస అశోక్, గుల్ల బాలాజీ, జిల్లా కమిటీ సభ్యులు మిడివెల్లి రాజు, రాములు, మహేష్, మో హన్, సీఐటీయూ ఏరియా కార్యదర్శి అంబాల శ్రీనివాస్, కోశాధికారి చంద్రశేఖర్, నాయకులు వెంగళ శ్రీనివాస్, మిడివెల్లి శ్రీనివాస్, తోడె సుధాకర్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

'పాలకవర్గాలపై పోరాటాలు తప్పవు'

మందమర్రి టౌన్, జూలై 30: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పాలకవర్గాలపై పోరాటాలు తప్పవని సీఐటీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నర్సింహారావు అన్నారు. మందమర్రిలో మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. బొగ్గు గనుల వేలంలను రద్దుచేయాలని చేపట్టిన బస్సు యాత్రకు కార్మికులు పెద్ద ఎత్తున తరలి వస్తున్నారని తెలిపారు. సింగరేణి బొగ్గు బావులను సింగరేణికి కేటాయించాలని డిమాండ్ చేశారు. మోదీ వేలంను ఉపసంహరిం చుకునేందుకు యాత్ర చేపడుతున్నామని, 51 శాతం వాటా ఉన్న రాష్ట్ర ప్రభు త్వం సరైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

'35 శాతం లాభాల వాటా చెల్లించాలి'

శ్రీరాంపూర్, జూలై 30: సింగరేణికి వచ్చే వాస్తవ లాభాల్లో ఉద్యోగులకు 35 శాతం వాటా చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య అ న్నారు. శ్రీరాంపూర్‌లోని ఆర్‌కె 7 గనిపై మంగళవారం నిర్వహించిన గేట్ మీటింగ్‌లో మాట్లాడారు. కార్యక్రమంలో ఉప ప్రధా కార్య దర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్ రావు,బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి సంపత్, ఏరియా కార్యదర్శి మారెపల్లి సారయ్య, కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ బెల్లంపల్లి రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, పిట్ కార్యదర్శులు రవీందర్, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కార్మికులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

- జీఎం రవిప్రసాద్‌కు సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకుల వినతి

బెల్లంపల్లి, జూలై 30: బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించి పూర్తిస్థాయిలో వైద్య సేవలందించాలని మంగళవారం బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రి పరిరక్షణ కమిటీ నాయకులు గోలేటిలోని జనరల్ మేనేజర్ కార్యాలయంలో జీఎం రవిప్రసాద్‌కు వినతి పత్రం అందజేశారు. బెల్లంపల్లి ఏరియా ఆసుపత్రిలోని మెడికల్ స్టోర్‌ను తక్షణమే తెరిపించాలని కోరారు. మెడికల్ స్టోర్ మూసి ఉండడంతో మందులు ఇవ్వకుండా ఆర్కేపీ, గోదావరిఖనికి రెఫర్ చేస్తున్నారన్నారు. బెల్లంపల్లి సింగరేణి ఏరియా ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బందిని నియమించి పూర్తిస్థాయిలో వైద్య సేవలందించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో నాయకులు చిప్ప నర్సయ్య, సిద్దంశెట్టి రాజమౌళి, గెల్లి జయరాం,మణిరాంసింగ్, చాంద్‌పాషా, మహేందర్, పోషమల్లు, ఒజియార్, సత్యం, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

- ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు బీమనాథుని సుదర్శన్


వినతిపత్రం ఇస్తున్న ఏఐటీయూసీ నాయకులు

మందమర్రి టౌన్, జూలై 30: ఏరియా వర్కుషాపులో పని చేస్తున్న కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు బీమనాథుని సుదర్శన్ డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వ హించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వర్కుషాపులో కార్మికులు పలు సమస్యలు ఎదుర్కొంటున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కార్మికులపై పని భారం మోపుతున్నారని, ఔట్‌డోర్ వెళ్లే కార్మికులకు వాహన సౌకర్యం కల్పించడం లేదన్నారు. మ్యాన్ పవర్ పెరిగినప్పటికి ప్లే డేలు పెంచడం లేదని చెప్పారు. వర్కుమెన్ ఇన్‌స్పెక్టర్ ముల్కల్లపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వర్కుషాపు నుంచి సుమారు 20 కిలోమీటర్ల పరిధిలో ఔట్‌డోర్ పనులు ఉంటున్నాయని చెప్పారు. పని స్థలాలకు కార్మికులను పంపించేందుకు ట్రాన్స్‌పోర్టు వాహనం లేకుండా పోయిందన్నారు. పరికరాలు ట్రాన్స్‌పోర్టు చేసే వాహనంలోనే కార్మికులను పంపిస్తున్నారని, ఒకవేళ ప్రమాదాలు జరిగితే దీనికి ఎవరు బాధ్యులని అన్నారు. ఇప్పటికైనా కార్మికులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ఉండాలన్నా, పని స్థలాలకు త్వరగా చేరాలన్నా ట్రాన్స్‌పోర్టు వాహన సౌకర్యాన్ని సమకూర్చాలని కోరారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని వర్కుషాపు అధికారులకు అందజేశారు. కార్యక్రమంలో పిట్ కార్యదర్శి సీహెచ్ ప్రభాకర్ శర్మ, నాయకులు పెద్దపల్లి బానయ్య, టేకుమట్ల తిరుపతి, పారుపల్లి రాజేషం, రాజేశ్వర్‌రావు, భూమయ్య, వేణు, కొండు వెంకటేషం, తోట వెంకటేషం తదితరులు పాల్గొన్నారు.

పింఛన్లు పెంచాలి

- ముఖ్యమంత్రికి పోస్టు కార్డులు పంపిన రిటైర్డ్ కార్మికులు

శ్రీరాంపూర్, జూలై 30: పింఛన్లు పెంచాలని సింగరేణి రిటైర్డ్ కార్మికులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అన్ని ఏరియాల నుంచి పోస్టు కార్డులు పంపారు. సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి అళవందార్ వేణు మాధవ్ మాట్లాడుతూ, గత 30, 40 ఏళ్లుగా గాలి, వెలుతురు లేని భూగర్భ గనుల్లోకి వెళ్లి 300 మీటర్ల లోతులో ఉన్న బొగ్గును వెలికితీస్తున్నామన్నారు. దీనికి ఎంతో శ్రమ ఉంటుందని తెలిపారు. 1992లో సింగరేణి నష్టాల్లో ఉండి మూసివేసే స్థితిలో ఉన్నపుడు తాము ఎంతో కష్టపడి సంస్థను లాభాల్లోకి తీసుకువచ్చామన్నారు. కాగా నేడు అతి తక్కువ పెన్షన్‌తో కుటుంబాలను నెట్టుకొస్తున్నామన్నారు. తమకు గౌరవ ప్రదమైన పింఛన్ అందించి న్యాయం చేయాలని కోరారు. రిటైర్డ్ ఉద్యోగులకు తెల్లరేషన్‌కార్డు ఇవ్వాలని, వృద్ధాప్య, ఆసరా పెన్షన్ ఇవ్వాలని, ఉచితంగా అపరిమితవైద్య సౌకర్యాలు కల్పించాలని కోరారు. 250 చదరపు గజాల ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇళ్లు కేటాయించాలని పోస్టు కార్డుల ద్వారా కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కె బీరయ్య, బి రాజయ్య, నాయకులు ఎస్ లక్ష్మీనారాయణ, కొట్టె మల్లయ్య, ప్రభాకర్, రాజనర్సు, రఫీక్, రామరాజు, మారుతిరావు, నర్సయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌కే5 గనిపై కార్మికుల సంబరాలు

శ్రీరాంపూర్, జూలై 30: శ్రీరాంపూర్‌లోని ఆర్‌కే5 గనికి జాతీయ రక్షణ అవార్డు రావడంతో కార్మికులు మంగళవారం సంబరాలు చేసుకున్నారు. ముఖ్య అతిథిగా ఏరియా జీఎం బి సంజీవరెడ్డి హాజరై మాట్లాడారు. అధికారులు, కార్మికులు ఎంతో కృషి చేస్తేనే ఈ అవార్డు వచ్చిందన్నారు. ఉద్యోగులు మూడేళ్లుగా వివిధ అంశాలలో తమ యొక్క ప్రతిభను చాటి రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తిలో ముందు ఉంచారని అభినందించారు. ఎస్‌ఓపీని పాటించడం సంతోషకరమని తెలిపారు. కార్యక్రమంలో గని మేనేజర్ అబ్దుల్ ఖాదిర్, రక్షణాధికారి శివయ్య, సంక్షేమాధికారి రణదీప్ గౌడ్, ఏఐటీయూసీ ఏరియా కార్యదర్శి ప్రసాద్ రెడ్డి, పిట్ కార్యదర్శి నర్సింగరావు, ఇతర అధికారులు, సూపర్‌వైజర్లు, రక్షణ కమిటీ సభ్యులు, వర్క్‌మెన్ ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

బోర్‌వెల్ ఏర్పాటు చేయాలి

జైపూర్, జూలై 30: మండలంలోని పెగడపల్లి గ్రామంలోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బస్టాండ్, బోర్‌వెల్ ఏర్పాటు చేయాలని కోరుతూ మంగళవారం ఎస్టీపీపీ జీఎం శ్రీనివాసులుకు పెగడపల్లి అంబేద్కర్ యువజన సేవా సమితి అధ్యక్షుడు మల్లేష్, ప్రధాన కార్యదర్శి ఎనగందుల రవితేజలు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బస్టాండ్ లేక ప్రయాణికులు ఎండలో , వానలో వేచి చూడా ల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎస్టీపీపీ ప్రభావిత గ్రామాల్లో పెగడపల్లి గ్రామం ఉందని తెలిపారు. ఈ విషయాలపై జీఎం సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్యక్ర మంలో సభ్యులు మోతె సాయికిరణ్, కిరణ్, గట్టు మల్లేష్, పాపయ్య పాల్గొన్నారు.